
క్రైస్తవ మాసపత్రిక
కృపా వాక్యము
www.preachers training school.in
జూన్
2025

Editor:
**Dr. K.G. Kumar,** Founder, President & Director, Preachers Training Schools

ఈ సంచికలో . . .

1. పరలోకము - పి. చంద్రశేఖర్

2. క్రియలు - డి. శ్రీధరరావు

3. ఓ జీవన నేస్తమా జాగ్రత్త ! - 140 - కె. సంధ్యారాణి

4. సంఘమే క్రీస్తు శరీరమై యున్నది - కె.జి. కుమార్

**OWNERSHIP INFORMATION:**

| | | |
|---|---|---|
| Publisher | : | Dr. K.G. Kumar |
| Printer | : | Mr. G. Venkateswarao |
| Owner | : | Dr. K.G. Kumar |
| Printing Press | : | Near Pindala Tank<br>Jawahar Street<br>Kakinada-533003 |
| Place of Publication | : | Turangi, Kakinada-533 016<br>D.No.7-113, Ravindranagar,<br>Turangi, Kakinada-533 016,<br>E.G.Dist., A.P., |
| Periodicity of Publication & Language | : | Monthly, Telugu & English |
| Nationality | : | Indian |

సింగిల్ కాపీ : 20/- సంవత్సరపు చందా : 200/- జీవితకాలపు చందా : 1500/-

మీచందాను ఈ దిగువ బ్యాంకు అకౌంట్కైనను పంపవచ్చును

**ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ**

RTGS Code: SIBL0000126 , అకౌంట్ నెం. 0126053000006977

ఫోన్ పే నెం. 9441754711

కృపావాక్యము మాసపత్రిక కావలసినవారు చందా పంపవలసిన చిరునామా

ఎడిటర్, కృపావాక్యము cell: 9849031095, 9441754711
రవీంద్రనగర్, తూరంగి
కాకినాడ-533016, తూ.గో.జిల్లా, ఆం.ప్ర., ఫోన్: 2342125

Email: kedarisetti_2000@yahoo.com

Website: www.preacherstrainingschool.in

# కృపావాక్యము

CHURCH OF CHRIST

Pleading for the Unity of Brotherhood

క్రీస్తుసంఘము. మత్త. 16:18, ఎఫె. 1:22,23, కొల. 1:18,24, రోమా 16:16

సంపుటి 28 జూన్ 2025 సంచిక 6


## పరలోకము


పి. చంద్రశేఖర్, M.A., B.D.
PT School 9666526240


ప్రభువునందు ప్రియమైన కృపావాక్యము పాఠకులందరికి నా హృదయ పూర్వక వందనములు తెలియజేయుచున్నాను. మానవుడు మరణించిన తరువాత జీవితము అంతము కాదు అది ఆరంభము. అతడు చేరు రెండు ప్రాముఖ్యమైన ప్రదేశములు కలవు. 1) పరలోకము 2) నరకము. ప్రతి క్రైస్తవుడు నిరీక్షించు అత్యంత సౌందర్యము గల ప్రదేశము పరలోకము. పరలోకమును గూర్చి పరిశుద్ధ గ్రంథములో వివరించబడిన సంగతులను మీతో పంచుకొనవలెనని నా అభిలాష. క్రైస్తవులందరు ఎదురుచూచుచున్న మనోహర ప్రదేశము.

I. <u>పరలోకము ఏమై యున్నది:</u>- పరలోకము నిత్యమైనది "వీరు నిత్యశిక్షకును నీతిమంతులు నిత్యజీవమునకును పోవుదురు" (మత్త. 25:46, ప్రక. 22:5). అది ఒక పట్టణము (హెబ్రీ 13:14). "నిలువరమైన పట్టణము మనకిక్కడలేదు గాని, ఉండబోవుచున్న దానికోసము ఎదురుచూచుచున్నాము" అది పరిశుద్ధ పట్టణమై యున్నది (ప్రక. 21:10). "యెరూషలేము అను పరిశుద్ధ పట్టణము దేవుని మహిమగలదై పరలోకమందున్న దేవునియొద్ద నుండి దిగివచ్చుట నాకు చూపెను" అని యోహాను చెప్పెను. పరలోకము మానవుని చేతులతో నిర్మించబడినది కాదు, అది దేవునిచే నిర్మించబడినది. "భూమిమీద మన

గుడారమైన యీ నివాసము శిథిలమైపోయినను, చేతిపనికాక దేవునిచేత కట్టబడినదియు నిత్యమైనదియునైన నివాసము పరలోకమందు మనకున్నదని యెరుగుదుము" (2 కొరి. 5:1-2) అని పౌలు కొరింథీయులకు పరలోకమును గూర్చి వివరించెను.

## II. పరలోకములో ఎవరు ఉంటారు:-

ఎ) పరలోకములో తండ్రియైన దేవుడు, కుమారుడు మరియు పరిశుద్ధాత్ముడు ఉందురు "యోహాను ఆసియాలో ఉన్న యేడు సంఘములకు శుభమని చెప్పి వ్రాయునది. వర్తమాన భవిష్యత్కాలములలో ఉన్నవాని నుండియు (తండ్రియైన దేవుడు ఉన్నాడు) (1 రాజు. 8:30, మత్త. 6:9). ఆయన సింహాసనము ఎదుటనున్న యేడు ఆత్మల నుండియు (పరిశుద్ధాత్ముడు అక్కడ ఉన్నాడు) నమ్మకమైన సాక్షియు, మృతులలో నుండి ఆది సంభూతుడుగా లేచినవాడును భూపతులకు అధిపతియునైన యేసుక్రీస్తు నుండియు కృపాసమాధానములు మీకు కలుగును గాక (ప్రక. 1:4-5) (క్రీస్తు అక్కడ ఉన్నాడు) (హెబ్రీ 9:12,24; 10:21, 8:1).

బి) పరలోకములో దేవదూతలు ఉందురు "అటువలె మారుమనస్సు పొందు ఒక పాపి విషయమై దేవుని దూతల యెదుట సంతోషము కలుగునని మీతో చెప్పుచున్నాను (లూకా 15:10). అటువలె మారుమనస్సు అక్కరలేని తొంబది తొమ్మిదిమంది నీతిమంతుల విషయమై కలుగు సంతోషముకంటె మారుమనస్సు పొందు ఒక్క పాపి విషయమై పరలోకమందు ఎక్కువ సంతోషము కలుగును అని ప్రభువు సెలవిచ్చెను (లూకా 15:7).

సి) పరలోకములో మన పితరులు అనేకులుందురు "అనేకులు తూర్పు నుండియు పడమట నుండియు వచ్చి అబ్రాహాముతో కూడను, ఇస్సాకుతో కూడను, యాకోబుతో కూడను, పరలోకరాజ్యమందు కూర్చుందురు" (మత్త. 8:11, 18:10, 24:36).

## III. పరలోకమునకు వెళ్ళనివారు:-

1) శరీర కార్యములను జరిగించువారు (గలతీ 5:19-21)

2) మంచివారని అనిపించుకొన్నవారందరు పరలోకములో ప్రవేశింపనేరరు అనగా మంచితనం, ధర్మగుణం ఒక్కటే సరిపోదు. సత్క్రియలు చేయుట మంచిదే కాని అదొక్కటే మనలను పరలోకమునకు తీసుకొని వెళ్ళదు. ఉదా॥ కొర్నేలి (అపో.కా. 10:1-8, 19-22, అపో.కా. 11:14). కొర్నేలి తన యింటివారందరితో కూడ దేవునియందు భయభక్తులు గలవాడు, ప్రజలకు బహుధర్మము చేయువాడు, ఎల్లప్పుడును దేవునికి ప్రార్ధన చేయువాడు. అయినను, అవి అతనికి రక్షణనివ్వలేకపోయెను. అతను అతని ఇంటివారు రక్షించబడుట కొరకు బాప్తిస్మము పొందవలెనని పేతురు వారిని హెచ్చరించెను.

3) <u>భక్తిగలవారమనుకొనువారందరు పరలోకం వెళ్ళలేరు:-</u> కొంతమంది నామకార్ధ క్రైస్తవులు మాకు సంఘము ప్రాముఖ్యము కాదుగాని భక్తి ప్రాముఖ్యమందురు. దేవుని ఆజ్ఞలను గైకొనుటయే నిజమైన భక్తి అని వారు మరతురు. ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోకరాజ్యములో ప్రవేశింపడుగాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును. ఆ దినమందు అనేకులు నన్ను చూచి ప్రభువా, ప్రభువా మేము నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్లగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా? అని చెప్పుదురు. అప్పుడు నేను మిమ్మును ఎన్నడును ఎరుగను, అక్రమము చేయువారలారా, నాయొద్ద నుండి పొండని వారితో చెప్పును (మత్త. 7:21-23).

4) <u>బోధకులందరు పరలోకం వెళ్లలేరు:-</u> అపొస్తలుడైన పౌలు కొందరు బోధకులను ఉద్దేశించి ఇట్లు చెప్పెను. "కొందరు అసూయచేతను, కలహబుద్ధిచేతను, మరికొందరు మంచిబుద్ధిచేతను క్రీస్తును ప్రకటించు చున్నారు. ....... శుద్ధమనస్సుతోకాక కక్షతో క్రీస్తును ప్రకటించుచున్నారు. దీని భావమేమనగా సువార్తికులు తోటిసువార్తికుల యెడల అసూయ కలిగి ఒకరికి ఒకరు పోటీగా సువార్త ప్రకటించుచున్నారు. సమాధాన సువార్తను ప్రేమించి, నశించువారిని రక్షించే శక్తి సువార్తకున్నదని గ్రహించక

ప్రకటించుచున్నారు. ప్రేమతో సువార్తను ప్రకటించుటలేదు. కొందరు బోధకులు స్వార్ధపరులై తమ గొప్పతనాన్ని చాటుకొనుచున్నారు. క్రీస్తును మరుగుపరచి తమ్ముని తాము ఘనులమని లోకానికి చాటుకొనుచున్నారు. ఇటువంటి బోధకులు పరలోకం వెళ్లలేరు (ఫిలి. 1:15-18, అపొ.కా. 3:11-13).

5) క్రైస్తవులలో కొందరు పరలోకం వెళ్లలేరు:- కొంతమంది క్రైస్తవులు ఆదివారం ఆరాధనకు క్రమముగా వెళ్లరు. సంఘకార్యక్రమములలో పాల్గొనరు మేము వారమంతా పనిచేసి అలసిపోయామని, మా ఇంటికి బంధువులు వచ్చారని, అర్జెంటు పని ఉన్నదని చెప్పి ఆరాధనను నిర్లక్ష్యము చేయుదురు (హెబ్రీ 10:24-29). మరికొందరు పేరుకు మట్టుకే క్రైస్తవులు వీరు బైబిల్ చదవరు, ప్రార్ధన చేసుకొనరు, మచ్చుకైన వీరిలో క్రైస్తవ లక్షణములు కనబడవు (2 పేతు. 2:20-22). నులివెచ్చని స్ధితి కల్గియుందురు (ప్రక. 3:15-16). “మార్గము తప్పి తిరుగు చుక్కలుగాను ఉన్నారు. వారికొరకు గాడాంధకారము నిరంతరము భద్రము చేయబడి యున్నది” (యూదా 13 వచనము). వీరు ఒక స్ధానిక సంఘములో స్ధిరముగా ఉండరు (వీరు కప్పవలె ఉభయ చరజీవులు). కొంతకాలము ఒక మతశాఖలో మరికొంత కాలము క్రీస్తుసంఘము మరికొంతకాలము ఇంకొక శాఖలలో విశ్వాసులుగా కొనసాగి కాలమును వెళ్లబుచ్చెదరు. ఇట్టివారు పరలోకములో ప్రవేశించలేరు.

## IV. దేవుడు సిద్ధపరచిన పరలోకము:-

1) పరలోకము ఎవరికొరకు సిద్ధపరచబడెను:-

ఎ) ఆత్మలో దీనులైనవారికొరకు (మత్త. 5:3)

బి) రక్షింపబడినవారికొరకు (యోహాను 3:5,18,21)

సి) శోధన, బాధలను సహించినవారి కొరకు (ప్రక. 2:10)

డి) పరిశుద్ధుల కొరకు (మత్త. 25:34,37)

ఇ) జీవగ్రంధములో పేర్లు వ్రాయబడినవారి కొరకు (లూకా 10:20, హెబ్రీ 12:23)

2) పరలోకములో మనము అనుభవించబోవు ఆశీర్వాదములు:- మనకు విశ్రాంతి లభించును (ప్రక. 14:13) మనము నిజమైన సంతోషము పొందు స్ధలము

(లూకా 15:7,10) అది నీతి నివసించు స్థలము (2 పేతు. 3:12) అది ఒక స్వాస్థ్యము (1 పేతు. 1:4, కొల. 1:12) అది పరిపూర్ణ ఆనందము పొందు స్థలము అత్యంత సౌందర్యము గల ప్రదేశమది, బంగారు వీధులు, సూర్యకాంతములతో కట్టబడిన ప్రాకారము (ప్రక. 21:18-19,21) ఆ పట్టణములో ప్రకాశించుటకై సూర్యుడైనను చంద్రుడైనను దానికక్కరలేదు; దేవుని మహిమయే దానిలో ప్రకాశించుచున్నది. గొఱ్ఱెపిల్లయే దానికి దీపము (ప్రక. 21:23) అక్కడ దుఃఖమైనను ఏడ్పయినను అక్కడ ఉండదు (ప్రక. 7:17, 21:4). "వారికి ఇకమీదట ఆకలియైనను దాహమైనను ఉండదు. సూర్యుని యెండయైనను ఏ వడగాలియైనను వారికి తగులదు. ఏలయనగా సింహాసనమధ్యమందుండు గొఱ్ఱెపిల్ల వారికి కాపరియై జీవజలముల బుగ్గల యొద్దకు వారిని నడిపించును. దేవుడే వారి కన్నుల నుండి ప్రతి భాష్పబిందువును తుడిచివేయును (ప్రక. 7:16-17). పరలోకము మహిమగలది (కొల. 3:4) మన యెడల ప్రత్యక్షము కాబోవు మహిమ యెదుట ఇప్పటి కాలపు శ్రమలు ఎన్నతగినవి కావని యెంచుచున్నాను (రోమా 8:18) అని పౌలుచెప్పెను.

3. ప్రియమైన మిత్రులారా పరలోకమునకు నీవు వెళ్ళగోరుచున్నావా? ఇక ఆలస్యం చేయక సువార్తకు విధేయులుకండి (2 థెస్స. 1:7-9, ప్రక. 7:14). ప్రభువు ఇచ్చిన ఆజ్ఞలకు సంపూర్ణముగా లోబడుము. 1) నీతిదాయకమైన జీవితం జీవించుము 2) ధర్మగుణం అలవర్చుకొనుము 3) ఆత్మీయ జీవితము కొనసాగించుము 4) ఎల్లప్పుడు ప్రార్థించుము. ప్రభువు కొరకు జీవించుము ప్రభువు తన తండ్రి ఇంట అనేక నివాసములు కలవు అని చెప్పెను. "నా తండ్రి యింట అనేక నివాసములు కలవు, లేనియెడల మీతో చెప్పుదును; మీకు స్థలము సిద్ధపరచవెళ్ళుచున్నాను. నేను వెళ్లి మీకు స్థలము సిద్ధపరచిన యెడల నేనుండు స్థలములో మీరును ఉండు లాగున మరలవచ్చి నాయొద్ద నుండుటకు మిమ్మును తీసికొనిపోవుదునని ప్రభువు చెప్పెను (యోహా. 14:1-3). పరలోకము వెళ్లుట కొరకు పౌలువలె ప్రయత్నించండి (ఫిలి. 3:14, 10-11). పరలోకములో ప్రవేశించి నిత్యజీవ కిరీటము పొందుము. మీకు శుభములు కల్గును గాక. పాఠక

మహాసయులారా మీకు తెలిసిన యౌవ్వనులను, యౌవ్వనస్థురాం(డ్రను, సువార్త బోధించాలని ఆశక్తిగల యువతీ, యువకులను ప్రోత్సహించి డా॥ కె.జి.కుమార్‌గారిచే స్థాపించిబడిన పి.టి.స్కూల్, తూరంగి, కాకినాడకు పంపించండి. 2025 ఆగస్టు 4 నుండి క్రొత్త అడ్మిషన్స్ ప్రారంభించబడు చున్నవి. పరలోకపు యోధులనుగా చేయుటకు వారిని ప్రోత్సహించగలవారని నా మనవి. మీకు నా వందనములు.

***

ఓ. శ్రీధరరావు, M.A.,
PT School 9154927278

# క్రియలు

**మూలవాక్యము:** యాకోబు 2:26

**పరిచయము:**

ప్రభువునందు ప్రియమైన కృపావాక్యము పాఠకులకు ప్రభువైన యేసుక్రీస్తు నామమున వందనములు. అందరు బాగున్నారని తలంచుచున్నాము. దేవుడు ఇచ్చు అవకాశమునుబట్టి పి.టి.స్కూల్ ద్వారా ఇంత మంచి పని జరుగుచున్నందులకు తండ్రియైన దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచున్నాము.

నేటి సంచికలో మనము పఠించవలసిన అంశము “క్రియలు” అనే అంశమును గూర్చి వివరముగా చూతుము.

క్రియలు అనే పదము చర్యలు, పనులు అని, నటన అని కూడ అర్థము ఇచ్చునట్లు మనము చూడగలము. అయితే ప్రతి మనుష్యుడు కొన్ని క్రియలు చేస్తుంటాడు. అందులో క్రైస్తవుని క్రియలు ఏలా ఉండాలి క్రియలకు క్రైస్తవునికి సంబంధము ఏమిటి అంటే క్రియలు బాగోపోతే దేవుని దృష్టికి అనుకూలముగా ఉండలేము. క్రైస్తవునిగా మన క్రియలు ఏలా ఉండాలి?

## I. చేయవలసిన క్రియలు

1) మంచి క్రియలు చేయాలి:- 2 దిన. 19:3 యూదా రాజైన యెహోషాపాతు దేవతా స్తంభములను తీసివేసి దేవునియొద్ద విచారణ చేయుటకు ఆయన మనస్సు నిలుపుకొనియున్నందున నీయందు మంచి క్రియలు కనబడుచున్నదని యోహు పలికెను. దేవుడు మనలను పరీక్షించినప్పుడు మనయొద్ద మంచిక్రియలు కనబడాలి తద్వారా దేవుడు సంతోషించును.

2) సత్క్రియలు చేయాలి:- 1 తిమో. 6:19 క్రైస్తవునిగా మనము సత్క్రియలు చేయుట మన జీవితములో భాగమై పోవాలి. ఇవి క్రైస్తవునికి ధనముగా పరిగణించబడినవి. వాటి ద్వారా రాబోయే కాలానికి మంచి పునాది వేసుకున్నవారమవుదుము.

3) న్యాయమైన క్రియలు:- సామె. 21:15 "న్యాయమైన క్రియలు చేయుట నీతిమంతునికి సంతోషకరము". దేవుడు చూచుచున్నవాడు, సమస్తమును యెరిగినవాడు మనము చేయు క్రియలు న్యాయముగా, లేకపోయినట్లయితే మనము సరియైన మనసాక్షి కలవారము కాము. దేవునికి న్యాయమైన క్రియలు చేయువారు ఇష్టులగుదురు.

4) నీతిక్రియలు చేయాలి:- ప్రక. 19:8 "పరిశుద్ధుల నీతిక్రియలు" క్రైస్తవునిగా బైబిలు చదువుట, ప్రార్థన చేయుట, ఆరాధనకు ప్రతి ఆదివారము హాజరగుట, సువార్తను ప్రకటించుట, దేవునికి ఇచ్చుట, వాక్యప్రకారము జీవించుట, ఆత్మీయ ఫలములు ఫలించుట మొదలగునవి క్రైస్తవునిగా మనము చేయవలసిన నీతిక్రియలు. ఇవి దేవునికి ఇష్టమైనవి, ఘనమైనవి (కీ. 111:2, ఆమోసు 3:10).

5) ఘనమైన క్రియలు:- ప్రక. 15:3 "దేవుని క్రియలు ఘనమైనవి" అయితే క్రైస్తవునిగా మనము చేయు క్రియలు దేవునికి ఘనమైనవిగా ఉండాలి. అనేకమందికి సువార్తను ప్రకటించి వారిని రక్షణ మార్గములో నీవు నడిపించినట్లయితే అది దేవునికి ఎంతో ఘనమైన క్రియ, క్రీస్తు సంఘములను నెలకొల్పుట ఎంతో ఘనమైన క్రియ, వాటిని చేయుటకు మనము సిద్ధముగా ఉండుట అది దేవునికి ఘనమైన క్రియ.

6) <u>దేవుని క్రియలను జాగ్రత్తగా చేయాలి:</u> ప్రక. 2:26 "క్రైస్తవునిగా ప్రతివారు అంతము వరకు దేవుని క్రియలు జాగ్రత్తగా చేయాలి" మనము ఈ లోకములో మన విశ్వాసము కాపాడుకొనుచు పౌలువలే దేవుని క్రియలు బహుజాగ్రత్తగా చేయాలి (2 తిమో. 4:6-7). తద్వారా మనకు మన క్రియల చొప్పున దేవుడు మనకు ప్రతిఫలమిచ్చును (ప్రక. 2:23).

## II. <u>క్రైస్తవునిగా ఉండి చేయకూడని క్రియలు</u>

1) అపవిత్ర క్రియలు చేయకూడదు. మీకా 2:10

2) మోసపు క్రియలు చేయకూడదు. మీకా 2:10

3) నాశన క్రియలు చేయకూడదు. కీ. 55:11

4) దుష్ట క్రియలు చేయకూడదు. కీ. 64:2, సామె. 16:12

5) చెడ్డ క్రియలు చేయకూడదు. యోహా. 3:19, 2 దిన. 12:14

6) వ్యభిచారపు క్రియలు చేయకూడదు. హోషే. 6:10

7) హేయమైన క్రియలు చేయకూడదు. 2 రాజు. 16:3, 21:2

ప్రభువునందు ప్రియమైన సహోదరుడా సహోదరి మనము ఎలాంటి క్రియలు చేయుచున్నాము. చేయవలసిన మంచి క్రియలు చేస్తున్నామా, చేయకూడని క్రియలు చేస్తున్నామా. ఈ వాక్యము ద్వారా మనము క్షుణ్ణముగా పరిశీలించుకోవలసినవారమై యున్నాము. దేవునికి ఇష్టమైన క్రియలు చేసి మంచివారముగా ఉందుము. అట్టి కృపాభాగ్యమును, సహాయమును దేవుడు మనకు అనుగ్రహించును గాక.

అందరికి వందనములు

***

కె. సంధ్యారాణి, B.A.
పి.టి.స్కూల్

కృపావాక్యము చదువరులకు నా హృదయపూర్వక వందనములు. ఈ నెల సంచికలో మనం ప్రార్థనను గూర్చి నేర్చుకొందాము.

ప్రార్థన అనగా మనందరికి తెలిసిన విషయమే అడగటం, విన్నవించుకోవటం లేదా విజ్ఞాపన చేయుట ఇలాంటి అర్థాలు వచ్చును. అయితే ఈ ప్రార్థన అనేటువంటిది దేవునికి మనకు మధ్య సంబంధాన్ని పెంచుతుంది.

ఒక కుమారుడు తన తండ్రిని అడిగినట్లుగా మనము కూడా ఆయన పిల్లలము కనుక మనయొక్క సమస్యలను ఆయనతో ప్రార్థన ద్వారా విన్నవించుకుంటాము. మనము చేసేటువంటి ప్రార్థన నీతియుక్తమైనదిగా వుండాలి. "నీతిమంతుని విజ్ఞాపన మనఃపూర్వకమైనదై బహుబలముగలదై యుండును". ఏలీయా మనవంటి స్వభావముగల మనుష్యుడే; వర్షింపకుండునట్లు అతడు ఆసక్తితో ప్రార్థన చేయగా మూడున్నర సంవత్సరముల వరకు భూమిమీద వర్షింపలేదు. అతడు మరల ప్రార్థనచేయగా ఆకాశము వర్షమిచ్చెను, భూమి తన ఫలము ఇచ్చెను" (యాకో 5:16-18).

ప్రియులారా చూశారా మనం నీతిమంతులమైతే దేవుడు మన మొరను కూడా ఖచ్చితముగా ఆలకిస్తాడు. ఎందుకనగా ఏలియాగారు కూడా మనలాంటి స్వభావము గల మనిషే అని బైబిలు చెబుతుంది. అయితే ఆయన యొక్క నీతిమాత్రమే ఆ ప్రార్థనలను విజయవంతం చేసింది. అయితే మనం నీతిగా వుండి ప్రార్థన చేస్తున్నామా లేదా అని మనల్ని మనమే పరిశీలించుకోవాలి.

క్రొత్తనిబంధనలో యేసుప్రభువువారు చేసినటువంటి ప్రార్థనలను మనం గమనించినప్పుడు ఆయన ప్రార్థనలో స్వార్థం లేదు, ఆయన కొరకు ఆయన ప్రార్థించుకోలేదు. ఏదైమైనప్పటికి తండ్రి నీ చిత్తమే జరుగును గాక అని ప్రార్థించేవారు ప్రభువు.

అయితే ఈ దినములలో మన ప్రార్థన ఎలాగునవుంది అనగా మన స్వలాభము కొరకే మనము ప్రార్థిస్తున్నాము. అందుకే మనము అడిగినను మనకు దొరుకుటలేదు.

మీరడిగినను మీ భోగముల నిమిత్తము వినియోగించుటకై దురుద్దేశముతో అడుగుదురు గనుక మీకేమియు దొరుకుటలేదు (యాకోబు 4:3).

ప్రియులారా మనము చేసేటువంటి ప్రార్థనలను మనము పరిశీలించుకొన్నట్లయితే అవన్నియు కూడా మన భోగములు అనగా కారు కావాలని, ఇల్లు కావాలని లేకపోతే నా కొడుకుకు ఉద్యోగం రావాలని లేక పెళ్లికావాలని ఇవన్నీ కూడా మన కొరకు మనమే స్వార్థపూరితమైనటువంటి ప్రార్థనలను చేస్తుంటాము.

ఇది సరియైన విధానము కాదు ప్రియసోదరీ ఎందుకనగా నీవు, నేను దేవునికి నమ్మకముగా వున్నప్పుడు ఆయనకు ముందుగానే తెలుసు మనకు ఏమి అవసరమో అని కనుక వాటిని మనము అడగకపోయినను మనకు ఆయన తగిన కాలము వాటిని అనుగ్రహిస్తాడు.

కాబట్టి ఏమి తిందుమో యేమి త్రాగుదుమో యేమి ధరించుకొందుమో అని చింతింపకుడి; అన్యజనులు వీటన్నిటి విషయమై విచారింతురు. ఇవన్నియు మీకు కావలెనని మీ పరలోకపు తండ్రికి తెలియును. కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును. రేపటిని గూర్చి చింతింపకుడి; రేపటి దినము దాని సంగతులనుగూర్చి చింతించును: ఏనాటికీడు ఆనాటికి చాలును.

ప్రియులారా ఇచ్చట ఈ వాక్యభాగమును మనం గమనించినప్పుడు అన్యజనులు ఏమి తిందుమో ఏమి ధరించుకొందుమో ఏమి త్రాగుదుమో అని విచారింతురు అని ప్రభువువారు చెప్పియున్నారు అనగా ఇవన్నియు కూడా శరీరసంబంధమైనవే అయితే క్రైస్తవులమైన మనము కూడా అలాగున వుండకూడదు. వారివలే మనము ఆలోచిస్తే వారికి మనకును తేడావుండదు. మనము ఈ లోకములోనుండి ప్రత్యేకించబడినవారము కనుక మనం మన స్వార్థము నిమిత్తము ప్రార్థించక, మన రక్షణ నిమిత్తమే కాక ఇతరుల రక్షణను గూర్చి కూడా ప్రార్థించేవారముగా వుండాలి.

కనుక ఈ లోకసంబంధులవలే మనము ఈ లోకములో వున్నవాటిని ఆశించక ఆత్మసంబంధముగా మనము నీతిగా జీవించినప్పుడు ఆయన రాజ్యములోనికి మనము ప్రవేశించుదుము.

***

# సంఘమే క్రీస్తు శరీరమై యున్నది

# Christ body is the Church

ఈ phrase అనగా పదబంధము, అనగా మనము మన పాఠమునకు ఇచ్చిన టైటిలు ఆత్మసంబంధమైన సారూప్యత తెలుపుచున్నది భౌతికమైతే కాదు. సంఘము (ప్రజలకు)నకు క్రీస్తుకు గల ఆత్మీయసంబంధమైన వర్ణన. దీని వివరణ ఏమనగా క్రీస్తుకు సంఘమునకు గల సంబంధము ఇంకను చూచినట్లయైన సంఘము ఏ విధముగా క్రీస్తునందు ఐక్యమై యున్నదో (భార్య భర్త నందు ఐక్యమైనట్లు) దీనిని విడదీయలేము మరియు సంఘ సభ్యులు ఏ విధముగా క్రీస్తు శరీరముపై ఆధారపడియున్నారో అనుబంధము తెలియజేయుచున్నది.

1) క్రీస్తు శరీరమని బైబిలులో సాధారణముగా వాడబడినది.
   ఇది క్రొత్త నిబంధనలో metaphor అనగా <u>రూపకాలంకారము</u> అనునది ఊహాత్మకమైన. నీవు బాప్తిస్మమునందు క్రీస్తును ధరించుకొందువు ఎట్లనగా వివాహమునందు స్త్రీ పురుషుని ధరించునట్లు. నీతి సత్యములు కలసివున్నట్లు అలాగుననే పాప మరణము కలసివున్నట్లు.
2) కేథలిక్సు విధానములో సంఘము క్రీస్తుయొక్క మాయా శరీరమని నమ్మెదురు.
3) సంఘము క్రీస్తు సంఘమని ఎందుకు పిలుచుచున్నామనగా క్రీస్తు సంఘమునకు శిరస్సుగాన క్రైస్తవులు క్రీస్తులో సంఘముయొక్క పనులు చేయడానికి పిలువబడితిమి. భార్య అవసరమును భర్త తీర్చునట్లు సంఘఅవసరతలను క్రీస్తు తీర్చును కదా!
4) కాలము సంపూర్ణతకు వచ్చువరకు సంఘము దేవుని మనస్సులో మర్మముగా దాచబడినది. అయితే దానిని పౌలుకు తెలిపిన మర్మము. ఎఫె. 2:11-22,33.ఎఫె 3:8.
5) సంఘమును గూర్చి చాలా లోతైన జ్ఞానము బోధింపబడినది. 1 కొరి. 12:12,13 మరియు 27.
6) ఆ సంఘము ఆయన శరీరము సమస్తమును పూర్తిగా నింపుచున్నవాని సంపూర్ణతయై యున్నది. ఎఫె. 1:23

7) మానవ శరీరము అనేక అవయువములున్నను ఒకే శరీరముగా ఎలాగు పిలుచుచున్నామో అలాగునే సంఘములో అనేకమంది యున్నను ఒకే శరీరముగా పిలుచుచున్నాము. 1 కొరి. 12:12

## Christ Body is the Church

1) దేవుడు తాను సృష్టించికొన్న ప్రజలయొక్క సమూహము క్రీస్తు సంఘము. యాకో. 1:18 తీతు 3:5

2) సంఘము దేవుని ఇల్లు. హెబ్రీ. 3:6 ఇంటిపైన అధికారిగా నున్నవాడు క్రీస్తు

3) సంఘమునకు శిరస్సు క్రీస్తు. ఎఫె. 1:23

4) ఆ సంఘము ఆయన శరీరము. ఎఫె. 1:23

5) సంఘముయొక్క సంపూర్ణత క్రీస్తు. ఎఫె. 1:23

6) సంఘమను శరీరమునకు శిరస్సు. కొల. 1:18-20
అనగా He is the Head. ఇంక ఎవ్వరు కాదు అనగా మానవమాత్రులు కారని భావము ఎవరి దేవత్వ సంఘమునందు నివసించుచున్నారో. కొల. 2:9

7) మనతో (క్రైస్తవులతో) క్రీస్తు సంబంధము
   ఎ) మనలను విమోచించుటచే. ఎఫె. 5:25-29
   బి) తన పవిత్రమైన రక్తమిచ్చుకొన్న ప్రజలము. అపొ.కా. 20:28
   సి) మనలను పవిత్రపర్చుచున్నాడు. ఎఫె. 5:26-27

8) మనము ఆయన శరీరములోని సభ్యులము
   ఎ) మన విశ్వాసమే మనలను చేర్చును. అపొ.కా. 2:41
   బి) ప్రభువే మనలను చేర్చుచుండెను. అపొ.కా. 2:47
   సి) ఆయన తన వాక్యముతో పోషించుచుండెను. ఎఫె. 4:15,16
   డి) మన ఆరాధన అనగా కృతజ్ఞతలు చెప్పుట. అపొ.కా. 20:7

9) సంఘము ఒక సంస్థగా
   ఎ) పెద్దల అధికారము క్రిందవున్నవారము. 1 తిమో. 3:1-7 (లోబడి వుండుట)
   బి) ఈ సంఘం ద్వారా ప్రపంచమునకు సువార్త చాటుట. మత్త. 28:18-20 (బాధ్యత)
   సి) విశ్వాసుల క్షేమాభివృద్ధి. ఎఫె. 4:11-15 (నిత్యాభివృద్ధి)
   డి) అక్రమదారులను క్రమపర్చుట. 2 కొరి. 13:1-10 (క్రమశిక్షణ)

చెప్పండి ప్రోత్సహించండి పంపించండి

# ఉచిత బైబిల్ ట్రైనింగ్

## పి.టి. స్కూలునందు

## పురుషులకు, స్త్రీలకు అడ్మిషన్స్ జరుగుచున్నవి

→ 1 సం॥ (D.Th.) లేదా 2 సం॥ (B.Th.) తెలుగు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు

విద్యార్హతలు : పదవ తరగతి ఫెయిల్ లేక ఆ పైన

→ 1 సం॥ (D.Th.) లేదా 3 సం॥ (B.B.S. or B.D.) ఇంగ్లీషు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు

విద్యార్హతలు : ఇంటర్ ఫెయిల్ లేక ఆ పైన

**(గ్రీకు, ఇంగ్లీషు నేర్పుట మా ప్రత్యేకము)**

**చేతివృత్తులు :** 1) టైపు 2) టైలరింగ్ 3) కంప్యూటర్ 4) టి.వి. & సెల్‌ఫోన్ నేర్పబడును.

→ **నెలకు 5 రోజుల బైబిల్ ట్రైనింగ్**

వయస్సుతో సంబంధం లేదు, సంఘబేధం లేదు, అన్ని మతశాఖలవారికి మా ఆహ్వానం

పెండ్లి అయినవారు, సంఘకాపరులు లేక సువార్తికులకు మాత్రమే

విద్యార్హతలు : పదవ తరగతి లేక ఆ పైన

**ఒరిజనల్ టి.సి. లేదా మార్క్‌లిస్ట్‌గాని తప్పనిసరిగా తీసుకొనిరావలెను**

**అందరికి నెలసరి స్టైఫండ్ రూ.600**

**అందరికి ఉచిత భోజనము, వసతి ఏర్పాటుచేయుబడును**

స్తుతి ఫలితము


ఆసక్తి గలవారు ఈ క్రింది చిరునామాను సంప్రదించండి

డైరెక్టర్, పి.టి.స్కూలు, తూరంగి, కాకినాడ-16

సెల్: 9849031095, 9441754711

email: **kedarisetti_2000@yahoo.com**

website: www.preacherstrainingschool.in

# బైబిల్‌విద్యనందు ఆసక్తి కలిగినవారందరికి గొప్ప సువర్ణావకాశం

## దూరవిద్యాభ్యాసము ద్వారా బైబిల్ తర్ఫీదు (డిస్టన్స్ ఎడ్యుకేషన్) సంఘ భేదము లేదు

### మీ ఇంటివద్ద నుండి B.Th. డిగ్రీ పొందవచ్చును

### కోర్సు వ్యవధి : 18 నెలలు, 4 సెమిస్టర్స్ తెలుగు మీడియం

**గమనిక** ఇందు జాయిన్ అవుటకు స్త్రీ, పురుషులకు అవకాశము కలదు. ఏ మతశాఖవారైనా జాయిన్ కావచ్చును ఆసక్తి గలవారు మా వద్దకు వచ్చి బుక్స్ కొనుక్కున్నట్లైతే రూ.750 అగును లేక ఈ దిగువ బ్యాంక్‌లో రూ.850 బుక్స్ కాస్ట్ + పోస్టేజ్‌కి పే చేసిన యెడల మిమ్ములను జాయిన్ చేసుకొని మీకు కావలసిన మెటీరియల్ అంతా ఇంటికి పంపించగలము. వివరములకు 9441754711 సంప్రదించగలరు.

**ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ**
RTGS Code: SIBL0000126 , అకౌంట్ నెం. 0126053000006977

**Phone Pay or Google Pay No. 9441754711**
**మరియు అడ్రస్ పంపించగలరు**

సెమిస్టర్ పరీక్షలు ప్రతీ సంవత్సరం ఏప్రిల్ ఆఖరి వారము మరియు డిశంబరు రెండవ వారములో జరుగును. పరీక్షలు మూడు రోజులు (మంగళ, బుధ, గురు) జరుగును. ఈ మూడు రోజులు మీకు భోజనము మరియు వసతి ఉచితము.